

దరఖాస్తులకు ఆహ్వానం



ప్రజాశక్తి - శ్రీకాకుళం

నగరంలోని బలగ వద్ద గల ప్రభుత్వ డిఎల్‌టిసిలో స్వల్పకాలిక శిక్షణ కోర్సుల కోసం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని అసిస్టెంట్ డైరెక్టర్ వై.రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు బేసిక్ వెల్డర్, మల్టీస్కిల్స్ ఎలక్ట్రానిక్స్‌కు, ఏడో తరగతి ఉత్తీర్ణులైన వారు టైలరింగ్ (మహిళలు) అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 27లోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులతో కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

అంగన్వాడీల సమ్మె ఉధృతం

- కొత్తూరులో ఎమ్మెల్యే రెడ్డి శాంతి అడ్డగింత
- అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు
- బూర్జలో నాగావళి నదిలో మానవహారం

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన అంగన్వాడీలు చేపట్టిన సమ్మె క్రమంగా ఉధృతమవుతోంది. గురువారానికి సమ్మె పదో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మానవహారాలు, ఇతర రూపాల్లో నిరసన కార్యక్రమాలను హోరెత్తించారు. పాతపట్నంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి కారును కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అంగన్వాడీలు అడ్డుకున్నారు. తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కారు దిగి తమ వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వద్దకు వచ్చి ఇవ్వాలని ఎమ్మెల్యే చెప్పడంతో, కారును చుట్టుముట్టారు. అంగన్వాడీలను పక్కకు నెట్టేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు, సిఐటియు నాయకులు సిర్ల ప్రసాద్‌కు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. మరోవైపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలతో హోరెత్తించారు. అంగన్వాడీలు ఎంతసేపటికీ పక్కకు తప్పుకోకపోవడంతో, చివరకు ఎమ్మెల్యే వారి వద్దకు వచ్చారు. అంగన్వాడీల సమస్యలను సిఎం నెరవేరుస్తారని, అందుకు కొంత సమయం ఇవ్వాలన్నారు. సమ్మెను విరమించాలని కోరగా, సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీలు స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడీలు పక్కకు తప్పుకోవడంతో ఎమ్మెల్యే కారులో వెళ్లిపోయారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి, హేమ, ధనలక్ష్మి, సిఐటియు నాయకులు నిమ్మక అప్పన్న తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన వారిపై కేసులు నమోదు చేసి, కేంద్రాలకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. న్యాయమైన అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, కేంద్రాల తాళాలను పగులగొట్టించడం నేరమన్నారు. ఈ కేంద్రాల్లో నిర్వహణ సామగ్రితో పాటు రికార్డులు ఉన్నాయని, వాటి సంరక్షణకు పోలీసు రక్షణ అవసరమన్నారు. అంతకుముందు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు సందర్శించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు టి.రాజేశ్వరి, అధ్యక్షులు కె.ప్రమీలాదేవి, నాయకులు డి.ఇందుమతి, సిహెచ్.అరుణ తదితరులు పాల్గొన్నారు. బూర్జలో నాగావళి నదిలో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, రాధిక తదితరులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం పట్టణంలోని బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మందసలో బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి హైమావతి, సిఐటియు నాయకులు పి.దేవేంద్ర, రైతుసంఘం మండల కార్యదర్శి ఎం.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. సోంపేట పట్టణంలోని గాంధీ మండపం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంగారు లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆమదాలవలసలో తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.లతాదేవి, భూలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు. పొందూరులో పోలీస్‌స్టేషన్ సమీపంలోని కూడలిలో మానవహారం చేపట్టి నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.జ్యోతిలక్ష్మి, జి.నాగరత్నం, ఎస్.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. టెక్కలిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ, డి.ఆదిలక్ష్మి, పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు. పలాసలో కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీల సమ్మెకు సిపిఐ నియోజకవర్గ నాయకులు చాపర వేణుగోపాల్, గోరు వాసుదేవరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోటబొమ్మాళి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ, కార్యకర్తలు పాల్గొన్నారు. రణస్థలంలో నిర్వహించిన ధర్నాలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.



బూర్జ : నాగావళి నదిలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు



శ్రీకాకుళం అర్బన్ : పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు



ఆమదాలవలస : తహశీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు



ఇచ్ఛాపురం : మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు

నాన్ లోకల్ నాయకులను నమ్మరు

- రాష్ట్రంలో స్థిర నివాసం లేని వారు చంద్రబాబు, పవన్
- సమర్థ నాయకుడు జగన్
- ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశారు
- సిఎం జన్మదిన వేడుకల్లో మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - గార, శ్రీకాకుళం అర్బన్

నాన్ లోకల్ నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మరని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద, శ్రీకాకుళం నగరంలోని సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. కేక్ కట్ చేసి వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌కు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి పదేళ్లవుతున్నా హైదరాబాద్‌ను వదిలి చంద్రబాబు, పవన్ ఎందుకు రావడం లేదని, రాష్ట్రంలో స్థిర నివాసం ఎందుకు ఏర్పరుచుకోవడం లేదని ప్రశ్నించారు. యువగళం ముగింపు సభలో మాట్లాడిన వారెవరికీ రాష్ట్రంలో స్థిర నివాసం అంటూ లేదన్నారు. పొరుగు రాష్ట్రం నాయకులంతా ఇటుగా వచ్చి తమకు ఓటేయమంటున్నారని, ఒక్కసారి ప్రజలంతా ఆలోచించాలని కోరారు. సిఎం జగన్ అందరి మెప్పు పొందిన సమర్థ నాయకుడు అని కొనియాడారు. అన్ని వర్గాలకూ మంచి చేస్తున్నారని చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారని చెప్పారు. పేదలకు మంచి జరగకూడదని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలున్న స్టడీ మెటీరియల్ అందుకుని పోటీ ప్రపంచంలో ఆశించిన ఫలితాలు సాధించవచ్చన్నారు. పిల్లలకు ఇస్తున్న ట్యాబ్‌ల్లో అవసరమైన వాటినే ఉంచి, మిగిలిన వాటిని బ్రౌజ్ చేయకుండా లాక్ చేసి ఇస్తున్నట్లు చెప్పారు. ఇది తెలిసీ పచ్చ మీడియా తప్పుడు రాతలు రాస్తోందన్నారు. ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థికి అవసరమైన విజ్ఞాన విషయాలు అందించేందుకు ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు. విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ అంధవరపు సూరిబాబు, డిసిఎంఎస్ చైర్మన్ గొండు రఘురాం, వైసిపి గార, రూరల్ మండల అధ్యక్షులు పీస గోపి, చిట్టి జనార్ధనరావు, జెడ్‌పిటిసి రుప్ప దివ్య, మార్పు ధర్మారావు, నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను అందిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 42వ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ 42వ జిల్లా మహాసభలను నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాటాలు చేస్తోందన్నారు. విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను పేదలకు అందకుండా చేసే జిఒ నంబరు 177ను రద్దు చేయాలన్నారు. జిఒ 107, 108ను రద్దు చేసి వైద్య విద్యలో పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలు ఇవ్వాలన్నారు. కళాశాలల్లో నిలిపివేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పున: ప్రారంభించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాలల్లో పేద విద్యార్థుల పాలిట శాపంగా మారిన ఫీజుల భారాన్ని తగ్గించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్ మాట్లాడుతూ వసతిగృహాలకు సొంత భవనాలు కేటాయించాలని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజు అధ్యక్షతన నిర్వహించిన మహాసభల్లో జిల్లా ఉపాధ్యక్షులు డి.చందు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులు డి.చంద్రశేఖర్, కార్యదర్శిగా బి.హరీష్, సహాయ కార్యదర్శిగా సంతు తిరుపతి, ఉపాధ్యక్షులుగా దుర్గాప్రసాద్, సిహెచ్.రాజుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యం

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు వెంటనే చర్చలకు పిలవాలన్నారు. రెగ్యులరైజ్ తదితర సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జెఎసి ఆధ్వర్యాన సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారానికి రెండో రోజుకు చేరింది. నగరంలోని కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరాన్ని వెంకటేశ్వర్లు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలతో మాట్లాడే సంప్రదాయాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రాజెక్టులో ఒకే కేడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ, కొత్త విధానాలకు తెరతీసిందన్నారు. పార్ట్ టైమ్ పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విధాలుగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పార్ట్ టైమ్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్యకూ శాశ్వత పరిష్కారం చూప లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఈ హామీలను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేసి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి నెలా ఒకటో తేదీకి వేతనాలు చెల్లించాలన్నారు. వార్షిక బడ్జెట్‌ను ఒకేసారి విడుదల చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటానికి యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు తదితరులున్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా నాయకులు పి.తవిటినాయుడు, ధనుంజయరావు, జె.శ్రీనివాసరావు, ఎం.పోతయ్య, ఎ.అరుంధతి, జి.విజయలక్ష్మి సిహెచ్.శైలజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

26 నాటికి క్లయిమ్‌ల పరిష్కారం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 26వ తేదీ నాటికి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, ఇతర సవరణల కోసం వచ్చిన క్లయిమ్‌లను పూర్తిగా పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు తెలిపారు. అనంతరం తుది ఓటర్ల జాబితాను జనవరి ఐదో తేదీన వెలువడనుందని చెప్పారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లో 23వ వారపు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అంశాల వారీగా సమీక్షించారు. దాదాపు అన్ని క్లయిమ్‌లు పూర్తయ్యాయని, కేవలం ఒకట్రెండు శాతం దరఖాస్తులను మాత్రమే పరిష్కరించాల్సి ఉందని వివరించారు. ఇంకా అర్హత ఉన్న వారు ఓటు హక్కు పొందేందుకు ఫారం-6ను నేరుగా గానీ, ఆన్‌లైన్‌లో గానీ ఇవ్వవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వాటిని పరిశీలించి, సాధారణ ఎన్నికల నామినేషన్లకు పది రోజుల ముందు ప్రచురించే అనుబంధ (సప్లిమెంట్) జాబితాలో చేర్చనున్నట్లు చెప్పారు. సమావేశంలో వైసిపి నాయకులు రౌతు శంకరరావు, టిడిపి నాయకులు రామరాజు, సి-సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో వణుకు మొదలైంది

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - పొందూరు

యువగళం ముగింపు సభకు వచ్చిన జనసంద్రాన్ని చూసి వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని దల్లిపేటలో గురువారం విలేకరులతో మాట్లాడారు. యువగళం ముగింపు సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. సభకు బస్సులను ఇవ్వకపోవడంతో పాటు అడుగడుగునా ఆటంకాలు సృష్టించినా జగన్ కుట్రలను తెలుగు తమ్ముళ్లు పటాపంచలు చేస్తూ సభకు పోటెత్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఈ సభతో రుజువైందన్నారు. ఆరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే ఇరుపార్టీల ఉమ్మడి లక్ష్యమని తెలిపారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయనతో పాటు టిడిపి మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న రంగా, దల్లిపేట మాజీ సర్పంచ్ రఘురాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సన్యాసపరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవికుమార్

పంచాయతీల నిధులు దారిమళ్లింపు

- ఉత్సవ విగ్రహాలుగా సర్పంచ్‌లు
- రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. నగరంలోని ఒక హోటల్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనివల్ల గ్రామాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లు, గృహ సారథులకు అధికారాలను కట్టబెడుతూ సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తూ వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. పంచాయతీలు, సర్పంచ్‌లకు సంబంధించిన 16 డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నామని చెప్పారు. రాజకీయాలకతీతంగా సర్పంచ్‌లందరూ ఏకమై ఉమ్మడిగా ఉద్యమిస్తామన్నారు.

ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో పంచాయతీల ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ, వై.వినోద్ రాజు, చుక్క ధనుంజయ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

గుణుపూర్‌కు బస్సు సర్వీసులు ప్రారంభం

పలాస : పలాస, టెక్కలి డిపోల నుంచి ఒడిశాలోని గుణుపూర్‌కు రెండు అంతర్రాష్ట్ర సర్వీసులను శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఆర్‌టిసి విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి డిపో నుంచి ప్రతిరోజూ ఉదయం 11.45 గంటలకు బయలుదేరి విశాఖపట్నం వెళ్లి సాయంత్రం 4.15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుందని తెలిపారు. నరసన్నపేట, పర్లాకిమిడి మీదుగా రాత్రి పది గంటలకు గుణుపూర్ చేరుకుంటుందని పేర్కొన్నారు. మరుసటి రోజు ఉదయం ఏడు గంటలకు గుణుపూర్‌లో బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు విశాఖపట్నం చేరుకుందని తెలిపారు. పలాస డిపో నుంచి ప్రతిరోజూ ఉదయం 8.30 గంటలకు బయలుదేరి విశాఖపట్నం వెళ్లి మధ్యాహ్నం 01.45 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుందని తెలిపారు. కొత్తూరు, హడ్డుబంగి, కాశీనగర్ మీదుగా రాత్రి 7.15 గంటలకు గుణుపూర్ చేరుకుంటుందని పేర్కొన్నారు. మరుసటి రోజు ఉదయం 4.45 గంటలకు గుణుపూర్‌లో బయలుదేరి 10.15 గంటలకు విశాఖపట్నం చేరుకుటుందని తెలిపారు.

26 నుంచి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

శ్రీకాకుళం అర్బన్ : సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26 నుంచి మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ.గణేష్, ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం వెల్లడించారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పలుమార్లు విన్నవించుకున్నా నాలుగున్నరేళ్లలో ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఉద్యోగాలు పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం, ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్, క్లాప్ ఆటో డ్రైవర్లకు జిఒ నంబరు 7 ప్రకారం రూ.16 వేల కనీస వేతనం అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ చేపడుతున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఫెడరేషన్ నాయకులు జె.రమేష్, ఎ.శేఖర్, ఎ.గురుస్వామి, ఎ.మోహన్, పి.గణేష్, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బలరాం


ఆమదాలవలస : దుస్తులను పంపిణీ చేస్తున్న స్పీకర్ సీతారాం


పలాస : కేక్ కట్ చేస్తున్న మంత్రి అప్పలరాజు


శ్రీకాకుళం : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు


టెక్కలి రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న వాణి, వైసిపి నాయకులు


మెళియాపుట్టి : దుప్పట్లను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్


ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న సువర్ణ, నాయకులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపికే పట్టం కట్టడం ఖాయమని స్పీకర్ తమ్మినేని సీతారాం జోష్యం చెప్పారు. పట్టణంలో సిఎం జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. అనంతరం పట్టణ శివారులో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర ఉన్నంత వరకు సిఎం జగన్మోహన్ రెడ్డి అద్భుతమైన పరిపాలన లిఖితమై ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల, మున్సిపాలిటీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ఫ్లైఓవర్ దిగువున ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ పూలమాలవేసి నివాళ్లర్పించారు. పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సువ్వారి దివ్య, నాయకులు సువ్వారి సత్యనారాయణ, పేడాడ వైకుంఠరావు, సువ్వారి అనిల్, కోరుకొండ సాయికుమార్, పెయ్యల ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు కోట గోవిందరావు ఆధ్వర్యాన జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పలాస : మంత్రి క్యాంప్ కార్యాలయంలో సిఎం జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్ ఆపల్గొన్నారు. కాశీబుగ్గ సూదికొండ సచివాలయం, ప్రభుత్వ పాఠశాల వద్ద వార్డు కౌన్సిలర్ శిష్టు గోపి బృందావతి, వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడగల బల్లయ్యలు కేక్ కట్ చేశారు. బ్రాహ్మణతర్లలో పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, సర్పంచ్ బి.పుష్పాలత, ఎంపిటిసి మాజీ సభ్యులు దంతం వైకుంఠరావులు కేక్ కట్ చేశారు.

శ్రీకాకుళం అర్బన్: సంక్షేమ పథకాల సారథిగా, సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కష్ణదాస్ అన్నారు. నగరంలోని వైసిపి కార్యాలయంలో జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. నగరంలో పలు ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వైసిపి యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, వైసిపి నాయకులు ఎన్ని ధనుంజయరావు, ఎస్‌డి మురళి, కొంక్యాన మురళీధర్, కోనాడ నర్సింగరావు, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, అంధవరపు సంతోష్, అంధవరపు ప్రసాద్, పొన్నాడ రుషి, పైడి రాజారావు, గాయత్రి, డిపి దేవ్, గుడ్ల మల్లేశ్వరరావు, గుడ్ల దామోదరరావు పాల్గొన్నారు.

రణస్థలం: రామతీర్థం జంక్షన్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ కేక్‌కట్ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 120 మంది రక్తదానం చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండల ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి లంకలపల్లి ప్రసాద్, జడ్‌పిటిసి టొంపల సీతారాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని వెంకటాపురం గ్రామంలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి సీనియర్ నాయకులు లుకలాపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లావేరు, ఎచ్చెర్ల, రణస్థలం, జి.సిగడం మండలాల నాయకులు జరుగుళ్ల శంకరరావు, పైడి శ్రీనువాసరావు, బూరాడ వెంకటరమణ, వి.సత్యం పాల్గొన్నారు.

కొత్తూరు : సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా నివగాం రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేశారు. అనంతరం 200 మంది పేదలకు దుప్పట్లు, సామాజిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో అర్హులకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కొత్త కార్డుల ను అందజేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సారిపల్లి నిరోష, జెడ్‌పిటిసి భాగ్యవతి, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు పి.కృష్ణవేణి, సాధుబాబు, అశోక్ పాల్గొన్నారు.

సోంపేట: సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా సోంపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ పళ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం సోంపేటలోని నూతనంగా నిర్మించిన జడ్పిటిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ నిమ్మన దాసు, జెడ్‌పిటిసి తడక యశోద, కంచిలి జెడ్‌పిటిసి ఇప్పిలి లోలాక్షి, ఎఎంసి చైర్మన్ బతకల మోహనరావు, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం పాల్గొన్నారు. బారువాలో సర్పంచ్ ఎర్రా రజిని, ప్రతినిధి తారకేశ్వరరావు, మకన్నపురం, కొర్లాం గ్రామాల్లో కేక్‌ను కట్ చేశారు.

మెళియాపుట్టి : మండలంలో సవరముకుందపురంలో సిఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం స్థానిక గిరిజనులతో సహ పంక్తి భోజనం చేశారు. మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ఊర్లాన బాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు పల్లి యోగి, సర్పంచ్ సవర భాస్కరరావు పాల్గొన్నారు.

అలాగే కొసమాలలో సిఎం పుట్టిన రోజు సందర్భంగా తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాకాంత్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం వంద మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, గణేష్ ప్రధాన్, బోసి రామారావు, సిద్ధిపాలెం గౌరీస్, సవర రంగారావు, బొంతు అప్పారావు, రెకనా వాసు, కన్నబాబు, ఎంపిటిసి సవర రవికుమార్, ఎన్ని సోమేశ్, రవీంద్ర జన్నాథం, శ్రీను, వెంకటరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : సిఎం పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు కేక్ చేసి అందరికీ పెంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు చీరలు, పళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాస్పత్రిలో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ముందుగా మండలంలోని లొద్దపుట్టి ప్రజాప్రస్థాన విజయ స్థూపం వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాభాల స్వర్ణమణి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, జెసిఎస్ సాలిన ఢిల్లీ, చాట్ల తులసీదాస్‌రెడ్డి, దువ్వు వివేకానంద, దున్న గురుమూర్తి, కరంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, నర్తు ప్రసాద్ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : స్థానిక వైసిపి కార్యాలయంలో సిఎం జగన్ పుట్టిన రోజును పురస్కరించుకుని నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ మేరకు వైసిపి కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ కూడలి వరకు ర్యాల నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిపి అట్లా సరోజనమ్మ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలోని బొప్పాయిపురం పరశురాంపురం, అయోధ్యపురం, నర్సింగపల్లి, పాతనౌపడ, పెద్దరోకలపల్లి పంచాయతీల్లో సర్పంచ్‌లు సిఎం జగన్ జన్మదినం సందర్భంగా కేక్‌లను కట్ చేశారు. ఈ సందర్భంగా నవరత్నాల పథకాల కార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గుజ్జు మోహన్‌రెడ్డి, కామేశ్వరరావు, బగాది హరి, జయ మోహన్, దల్లి లోకేశ్వర్‌రెడ్డి, రాంపాత్రుని మురళి పాల్గొన్నారు.

పోలాకి : పోలాకిలో జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య సిఎం జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, కణితి కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి మజ్జి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కవిటి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సిఎం జగన్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, నాయకులు ఎన్.నరేంద్ర, దేవరాజ్ సాహు, పూడి నీలాచలం, బర్ల నాగభూషణం, బెందాళం రమణమూర్తి, ఎలమంచి నీలయ్య, దువ్వు కృష్ణారెడ్డి, పాండవ శేఖర్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని బెండి సచివాలయంలో సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు హనుమంతు వెంకటరావుదొర కేక్ కట్ చేశారు. సర్పంచ్ గూడ గిరిజ, ప్రతినిధి ఈశ్వరరావు పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం హనుమంతు నాయుడుపేట వైసిపి కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్‌పిటిసి పాలవసంతరెడ్డి సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు, మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు.

కోటబొమ్మాళి: స్థానిక వైసిపి కార్యాలయంలో సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కేక్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైఎస్ ఎంపిపి దుక్క రోజా, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు పాల్గొన్నారు.

నందిగాం : స్థానిక వైసిపి కార్యాలయంలో సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా కళింగ కార్పొరేషన్ చైర్మన్ పి.తిలక్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి కేక్ కట్ చేశారు. మండలంలోని మదనాపురం కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ బాలకృష్ణారావు కోటబొమ్మాళి ఎంపిపి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసిలు వెంకటరావు, పి.వసంతరెడ్డి పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలోని ఉమిలాడలో సర్పంచ్ కెల్లి లక్ష్మి, జగన్నాథపురంలో సర్పంచ్ జోగి రాములమ్మ, పాలతలగాంలో సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, నరసాపురంలో సర్పంచ్ దుక్క భూషణరెడ్డి, గోవిందపురంలో సర్పంచ్ రెయ్య రామిరెడ్డి, కాపుగోదయ్యవలసలో సర్పంచ్ అంగ లక్ష్మిలు సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఉప్పాడ లోకనాథం, అట్టాడ అప్పలనాయుడు, జొన్న సవరరాజు పాల్గొన్నారు.

యువగళం విజయవంతంపై హర్షం


కవిటి : ఎమ్మెల్యే అశోక్‌ను అభినందిస్తున్న లోకేష్

కవిటి: విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో బుధవారం జరిగిన యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతమైందనిఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సభ విజయవంతానికి సహకరించి, పాల్గొన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం నాలుగు మండలాలు, మున్సిపాలిటీ టిడిపి, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇదే ఉత్సాహంతో, ఉల్లాసంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.

కోటబొమ్మాళి: యువగళం ముగింపు సభను చూసి వైసిపి నాయకుల్లో ఓటమి భయం పట్టుకుందని పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. టిడిపి, జనసేన పార్టీలు పొత్తు చారిత్రాత్మకమని, ఇది ఆంధ్రాకు అవసరమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ గోవిందరావు, ఎస్.రాంకుమార్, పట్ట సింహాచలం, గొండు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, దేవాది సింహాద్రమ్మ, కర్రి అప్పారావు, హనుమంతు అప్పలరాజు పాల్గొన్నారు.

పలాస : యువగళం ముగింపు యాత్ర విజయవంతం కావడంపై టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు.

వ్యక్తిగత భూ తగాదాలకు తావులేదు

కొత్తూరు: సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించడం వల్ల కొలతలు, పేర్లు తప్పులు దొర్లడం తదితరవి హెచ్చు తగ్గులు ఉంటాయని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. మండలంలోని కర్లెమ్మ సచివాలయం వద్ద గురువారం వైఎస్ఆర్ జగన్న శ్వశిత భూ హక్కు, భురక్ష పథకంలో తహశీల్దార్ ఎం.చక్రవర్తి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత భూతగాదాలకు తావులేదని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఆర్‌బికెను పరిశీలించారు. అక్కడ నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో పాఠ్య పుస్తకాలను చదివించి హెచ్‌ఎం శ్రీదేవిని అభినందించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఈ మేరకు సర్వేకు సంబంధించిన


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

రైతుల పేర్లను చదివి వినిపించారు. సర్వే వివరాలను తహశీల్దార్ కార్యాలయం, సచివాలయాల వద్ద వేలాడదీశామని చెప్పారు. ఏమైనా తప్పులు, ఒప్పులు ఉంటే సచివాలయంలో అర్జీలు ఇవ్వాలని సూచించారు. అర్జీలు ఇవ్వాలన్నారు. డిటి అనంతకుమార్, సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడు, ఐసిడిఎస్ పిఒ విమలకుమారి, ఎఒ శ్రీనివాసరావు, సర్వేయర్ గిరి, విఆర్‌ఒ రాము, ఎంఇఒ ఎన్.శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ ఎల్.శాంతికుమారి పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ వెంకటేశ్వరరావు

బూర్జ: విద్యార్థులకు అందజేస్తున్న ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. గురువారం మండలంలో ఓవిపేట గ్రామ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు భోజనాన్ని అందించేందుకు ఎన్నో చర్యలను చేపడుతుందన్నారు. దానిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. అంతకు ముందు 10వ తరగతి, ఇంటర్మీడియట్ తరగతి గదులకు వెళ్లి పలు సబ్జెక్టులపై విద్యార్థులను ప్రశ్నించారు. ఈయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అర్హులు గుర్తింపు

బూర్జ : అన్ని అర్హతలు ఉండి పూరిగుడిసెల్లో నివసిస్తున్న గిరిజనులను గుర్తించాలని ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి ఆదేశాల మేరకు గురువారం మండలంలో డొంకలపర్త పంచాయతీ పరిధిలో హరిపురం, పల్లాపురం, పెద్దపేట పంచాయితీ పరిధిలో కొండపేట గ్రామాల్లో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిరణ్‌మై గ్రామాల్లో పర్యటించి పూరిగుడిసెల్లో ఉన్న గిరిజనులను గుర్తించారు. వారు గృహాలు నిర్మించుకోవడానికి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన


అర్హులను గుర్తిస్తున్న అధికారులు

గ్రామీణ పథకం ద్వారా అర్హులుగా గుర్తించిన ప్రతిఒక్క గిరిజనుడికి ఇళ్లు నిర్మాణం చేసి ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని, దీనిని ప్రతిఒక్క గిరిజనుడు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కె.గోవిందరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


రణస్థలం : ట్యాబ్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

డిజిటల్ విద్యకు ప్రోత్సాహం

రణస్థలం: డిజిటల్ విద్యకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 141 మంది విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశానికే దిక్సూచిగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానం అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టొంపల సీతారాం, జె.ఆర్.పురం సర్పంచ్ భవిరి రమణ, మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ టేకి బ్రహ్మజి, ప్రధానోపాధ్యాయులు బి.రమణయ్య పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లను చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో 1,2 వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, చాట్ల తిరుపతి, బచ్చు జగన్, నీలపు లక్ష్మి, ఎంఇఒ కె.అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వై.లత పాల్గొన్నారు.

కవిటి: విద్యారంగం అభివృద్ధికి సిఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్ కుమార్ అగర్వాల్ అన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చిన ముఖ్యమంత్రి, ఆంగ్ల విద్య ట్యాబ్‌లు పంపిణీ ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, నాయకులు ఎం.నరేంద్ర, దేవరాజ్ సాహూ, పూడి నీలాచలం, బర్ల నాగభూషణం, దువ్వు కృష్ణారెడ్డి, రమణమూర్తి, ఎంఇఒ ధనుంజయ మజ్జి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో చదువుతున్న 106 మంది విద్యార్థులకు ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంఇఒలు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్‌లు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పేడాడ వెంకటరావు, పాఠశాల హెచ్‌ఎం డబ్బీరు గోవిందరావు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస


కోటబొమ్మాళి : ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

విద్యార్థులు మూఢనమ్మకాలను అనుసరించకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి జనార్ధనరావు అన్నారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు విద్యార్థులకు నిర్వహించారు. ఈ పరీక్షలను స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకులు బొడ్డేపల్లి ప్రకాశరావు, టివిటి భాస్కరరావు, ఎం.శ్యామలరావు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి సీనియర్ నాయకులు మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల్లో మండలస్థాయిలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ హైస్కూల్ తొగరాం విద్యార్థులు ఎం.సురేష్, కె.చరణ్ తేజ, జి.దుర్గాప్రసాదరావులు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిని కొర్లకోట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు డి.యశస్వి, కె.జస్వంత్, జి.అనుషలు కైవసం చేసుకున్నారు. పట్టణస్థాయి ప్రథమ బహుమతి మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీ నగర్ విద్యార్థులు పి.తరుణ్, ఎం.భావన, జి.జ్యోతిక కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిని మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్ బిటీం ఎం.ఝాన్సీ, వై.హరి చరణ్, ఎస్.వైవిద్య కైవసం చేసుకున్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపిడిఒ ఎస్.వాసుదేవ రావు చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గెడ్డాపు రాజేంద్రప్రసాద్, జనవిజ్ఞాన వేదిక నాయకులు హెచ్‌వి సత్యనారాయణ, కె. షణ్ముఖరావు, కె.జనార్ధనరావు, బి.గోవిందరావు, సూర్యనారాయణ, బగాన రమణ, టి.ఉమామహేశ్వరరావు, బి.సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొందూరు: జిల్లాస్థాయిలో జనవరి 7న జరిగే సైన్స్ టాలెంట్ పోటీలకు మండలంలోని కింతలి, లోలుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీల మండల కన్వీనర్ వి.రమణరావు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ఆచారి అధ్యక్షతన మండలస్థాయి చెకుముకి సైన్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 11 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలకు స్థానిక ఎంఇఒ-2 పట్నాన రాజారావు చేతులు మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీల విజేత 'నలంద'

కోటబొమ్మాళి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు ఆధ్వర్యాన గురువారం చెకిముకి పోటీలు నిర్వహించారు. మండలంలోని 11 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అందులో స్థానిక నలందా స్కూల్‌కు ప్రథమ స్థానం, లఖందిడ్డి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ద్వితీయ స్థానం సాధించారు. జెవివి జిల్లా కార్యదర్శి సామ సంజీవరావు, ఎఎస్ ఉపాధ్యాయులు కె.ఆర్.కె.రెడ్డిల నాయకత్వంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ధ్రువపత్రాలు, సైన్సు (జనవిజ్ఞాన వేదిక) పుస్తకాలను పంపిణీ చేశారు. వీరు జనవరి 7న శ్రీకాకుళంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించనున్న జిల్లా చెకిముకి పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, ఎస్.గోవిందరావు, ఆరుణకుమారి, ఆనందరావు, సంధ్యారాణి, కరజాన బాస్కరరావు పాల్గొన్నారు.

బోరుభద్ర విద్యార్థుల ప్రతిభ

సంతబొమ్మాళి: ప్రతిష్టాత్మక కౌశల్ ప్రతిభాన్వేషణ క్విజ్ పోటీలో మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయితో తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు వితులైన చెక్క సంధ్య, పట్నాన శ్రీమృదుల, భైరి మనీష్‌కుమార్, శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉమాశంకర్, ఎ.వెంకటరెడ్డిలను గురువారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా కష్టపడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, బి.రజని, బి.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, గోపాలరెడ్డి, విద్యా కమిటీ సభ్యులు పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి వెంకటరావు, తదితరులు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం చేసే దిశగా పెద్దఎత్తున అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్న ఆంధ్రా సారస్వతా పరిషత్ సంకల్పం నెరవేరాలని, ఈ మహాసభలను విజయ వంతం చేయాలని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. ఆంధ్ర సారస్వతా పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్తంగా జనవరి 5, 6, 7 తేదీల్లో రాజ మండ్రిలో నిర్వహిస్తున్న తెలుగు మహాసభల పోస్ట ర్‌ను ఆవిష్కరించారు. ఆంధ్రా సారస్వతా పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి లఖినాన రవికుమార్ వైస్ ఛాన్సలర్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ మహా సభలకు తెలుగు ప్రముఖులు, గవర్నర్లు, సినీ ప్రముఖులు, పీఠాధిపతులు, రాజకీయ నాయకుల, విద్యావేత్తలు, యాభై దేశాల నుంచి అతిథులు హాజరు కానున్నారని, తెలుగుభాషలో సాహితీ ప్రక్రి యలపై మూడు రోజులు పాటు సదస్సులు జరుగు తాయని తెలిపారు. ఈ ఆవిష్కరణలో తెలుగు విభాగం ఆచార్యులు డాక్టర్ కళ్ళేపల్లి ఉదయ్ కిరణ్, స్పోర్ట్స్ డీన్ డాక్టర్ రమణమూర్తి పాల్గొన్నారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

గ్రూప్-2 మోడల్ పరీక్షకు స్పందన

నరసన్నపేట : స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో గురువారం హైదరాబాద్‌కు చెందిన ఎస్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యాన నిర్వహించిన గ్రూప్-2 మోడల్ పరీక్షకు స్పందన లభించింది. 170 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. త్వరలో ప్రభుత్వం నిర్వహించనున్న పరీక్షపై పూర్తి అవగాహన కలిగిందని పరీక్షకు హాజరైన విద్యార్థులు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ఇటువంటి పరీక్షలు తమ కళాశాలలో నిర్వహిస్తామని కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ తెలిపారు. కళాశాల అకడమిక్ ఇన్‌ఛార్జి ముకళ్ల శ్రీనివాసరావు, వెంకట సంతోష్ పర్యవేక్షించారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ రమేష్‌నాయుడు

26 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి- పలాస

పలాస మండలంలో ఈ నెల 26 నుంచి సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎన్‌నరమేష్‌నాయుడు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పిఇటిలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రాలో భాగంగా మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆడుదాం ఆంధ్రా పోటీలకు వాలంటీర్లకు, పిఇటిలకు నిర్వహణ బాధ్యత అప్పగించామన్నారు. ఈ పోటీలు ఫిబ్రవరి 5 వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్ క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావు, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు.

తొలగిన అవస్థలు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలో గోకర్ణపల్లి పంచాయతీ పరిధిలో రంగనాథపేట, మున్సీపేటలు ఆవాస గ్రామాలుగా ఉన్నాయి. ఈ గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే తీవ్ర అవస్థలు పడేవారు. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు దమ్మమడులను తలపించేవి. రాత్రివేళల్లో రాకపోకలు సాగించాలన్నా, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా నానా అవస్థలు పడేవారు. దీంతో సర్పంచ్ ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ ఆ సమస్యలను స్పీకర్ తమ్మినేని సీతారాం దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి ఆయా గ్రామాలకు తారురోడ్లను మంజూరు చేయించారు. ఎట్టకేలకు రహదారుల నిర్మాణాలు పూర్తికావడంతో ఆ గ్రామాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రహదారుల నిర్మాణ పనులను పిఆర్ డిఇ చంద్రశేఖర్, ఎఇ సత్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్‌లు పరిశీలించారు.


రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు


మాట్లాడుతున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

మానవతా విలువలు అవసరం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఆనందంగా, ప్రశాంతంగా ఉండాలంటే మానవతా విలువలు అత్యావశ్యకమని, అధ్యాపకులు విలువల కోసం తెలుసుకొని విద్యార్థులకు నేర్పాలని మహారాష్ట్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పాటిల్ యశ్వంత్ శివ్గాడ్ అన్నారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఆర్థిక సహకారంతో అధ్యాపకులకు 'యూనివర్శల్ హ్యూమన్ వేల్యూస్ ఇంట్రడక్టరీ' అనే అంశంపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటు వంటి సదస్సులు ఎంతో ఆవస్యకమని, ప్రతిఒక్కరూ పూర్తికాలం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యక్తి వికాసం నుంచి కుంటుంబం, సమాజం, దేశం, ప్రకృతి సమతుల్యత పాటించేలా కృషి చేయాలన్నారు. ఐతమ్ అధ్యపకులతో పాటు ఇతర కళాశాల నుంచి వంద మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో అనంతరపురం నుంచి డాక్టర్ కె.ఎస్.మహేశ్వరమ్మ, హైదరాబాద్ నుంచి డాక్టర్ జి.శ్రీనివాస్గుప్త, ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, సదస్సు కన్వీనర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, బిఎస్ఇండ్ హెచ్ఐడి డాక్టర్ ఆర్.శాంతికుమార్, డాక్టర్ జి.వాసంతి, కో-ఆర్డినేటర్లు వి.గోపాలకృష్ణ, ఎస్.సాయిబాబ పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మండలంలోని గాయత్రి జూనియర్ కాలేజీలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం, వాటి దుష్పరిణామాలు, చట్టాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోరాదని, తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోరాదన్నారు. ఒకసారి మత్తుకు బానిసైతే బయటపడడం కష్టమన్నారు. ఇటువంటి విద్యార్థులు ఎవరైనా ఉంటే వారిని ముద్దాయిలుగా కాకుండా బాధితులుగా పరిగణిస్తామన్నారు. మాదకద్రవ్యాల సమాచారం ఏదైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14500 నెంబర్కు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మోహనరావు, కె. కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నందిగాం : పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అమలవుతున్న చట్టాలపై అవగాహన ఉండాలని తూనికల కొలతల శాఖ జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ శంకర విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని లకిదాస్పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్క పౌరుడూ వినియోగదారుడని, దీనిని గమనించి హక్కుల రక్షణ చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సుకు ప్రధానోపాధ్యాయులు చిలుకు కృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రామారావు, రత్నం, బి.వి.వి.ప్రియదర్శిని, గోవిందరాజు, ఆర్.రామారావు పాల్గొన్నారు.

ల్యాప్టాప్ అప్పగింత

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ జిఆర్పి పోలీసులు స్వాధీనం చేసుకున్న ల్యాప్టాప్ను లబ్ధిదారునికి గురువారం అప్పజెప్పినట్లు జిఆర్పి హెచ్.సి.కోదండరావు తెలిపారు. చెన్నయ్కు చెందిన డేనియల్ అనే వ్యక్తి ఒరిశా రాష్ట్రం గుణుపూర్ కాలేజీలో ఇటీవల ట్రైనింగ్ నిమిత్తం కళాశాలలో చేశారు. శిక్షణ పనులు ముగించుకుని గణపూర్ నుంచి పూరి వెళ్లే రైలులో ప్రయాణిస్తూ... ల్యాబ్ట్యాప్ను మరిచిపోయి పలాసలో దిగిపోయారు. రైలు వెళ్లిన వెంటనే గుర్తించిన డానియల్ పలాస జిఆర్పి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిఆర్పి బృందంతో రైలు బారువ చేరుకునే లోపు చాకచక్యంతో ల్యాబ్ట్యాప్ను స్వాధీనం చేసుకున్నారు. దానిని మధ్యాహ్నా లబ్ధిదారునికి అప్పగించారు. ఈయనతో పాటు దేవేంద్రనాథ్, కె.శ్రీనివాసరావు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

టెక్కలి : ఈ నెల 26 నుంచి 30 వరకు మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు టెక్కలి బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కానూరు యామిని అనే విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నౌపద శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని నాలుగు వేల మీటర్ల పరుగు పందెంలో రజిత పథకం, 3000 మీటర్ల పరుగు పందెంలో కాంతి పథకం సాధించిందన్నారు. యామినికి వ్యాయామ ఉపాధ్యాయులు బి.ఆదిశేషం, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజారోగ్యమే ధ్యేయం


ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

ప్రజాశక్తి- లావేరు

ప్రజారోగ్యమే సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం లావేరు సచివాలయం-1లో గురువారం లబ్ధిదారులకు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజారోగ్యం కోసం ముఖ్యమంత్రి రూ. ఐదు లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పేదవాళ్లు కూడా కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచితంగా వైద్యసేవలు పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 940 మంది లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్పిటిసి మీసాల సీతంనాయుడు, జెసిఎస్ ఇన్ఛార్జి మీసాల శ్రీనువాసరావు, ఎంపిడిఒ కుప్పిలి సురేష్ కుమార్, ఎంఇఒ ఎల్.ఈశ్వరరావు, డాక్టర్ మణిభూషణ్, సర్పంచ్ యు.లక్ష్మి, నాయకులు లంకలపల్లి గోపి, ఎంపిటిసిలు యినపకుర్తి సతీష్, రాధ, లంకలపల్లి నారాయణరావు ఉన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు సొట్టవానిపేటకు చెందిన వేలల శ్రీనివాసరావు అనే రోజుకూలి ఊపిరితిత్తుల క్యాన్సర్తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న చిక్కోలు స్వచ్ఛందసేవా సంస్థ గురువారం ఆర్థికసాయం అందించింది. రోజువారి కూలీతో కుటుంబ పోషణ జరుపుకుంటున్న శ్రీనివాసరావు గత కొంతకాలంగా మంచం పట్టడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు చదువును మానేసి కుటుంబ భారం మోస్తుండగా తండ్రి మంచం పట్టడంతో ప్రస్తుతం ఉపాధి కూడా లేకపోయింది. ఇప్పటివరకు శ్రీకాకుళంలో వైద్య సహాయం పొందుతున్న శ్రీనివాసరావుకు వ్యాధి మరింత తీవ్రత కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలించాలని వైద్యులు సూచించారు. ఆర్థికస్థోమత లేని కుటుంబసభ్యులు చిక్కోలు స్వచ్ఛంద సేవా సంస్థను ఆశ్రయించగా గురువారం సంస్థ సభ్యులు అనిల్, కిరణ్ రూ.8 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. దాతలు ఆదుకోవాలని శ్రీనివాసరావు కుమారుడు కోరుతున్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న అనిల్, కిరణ్

రూ.17.20 లక్షలకు కొబ్బరి వేలం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయంలో యాత్రికులు తీసుకొచ్చే కొబ్బరిని ఏడాది కాలంపాటు పొందడానికి గురువారం వేలంపాట ఖరారైంది. ఈ ఏడాది రూ.17.20లక్షలకు కాకినాడ జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన పొల్నాటి మల్లేశ్వరరావు పాట దక్కించుకున్నారు. గతేడాది రూ.14.51లక్షలుకాగా ఈఏడాది అదనంగా రూ.2.68లక్షల హెచ్చు పాటదారునికి ఖరారు చేసినట్టు ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. ఈ వేలంపాటలో 12మంది పాల్గొన్నారు. అలాగే ఆలయంలో స్వామివారికి సమర్పించే తలనీలాలు దక్కించుకునేందుకు వేలం నిర్వహించగా గతేడాదికంటే పాట తక్కువ ధరకు చేరుకుంది. దీంతో పాటను వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు. వేలం పాటలోఆలయ పాలకమండలి ఛైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, శ్రీకూర్మం కార్యనిర్వహణాధికారి జి.గురునాధం పాల్గొన్నారు.


వేలం నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి


బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

కవిటి: పోటీ ప్రపంచంలో విద్యార్థులకు తప్పనిసరిగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉండాలని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మండలంలోని రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ పోటీలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తతీయ స్థానంలో నిలిచారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు ఆర్.రవికుమార్, కె.రామారావు, పి.వేణుగోపాల్, రాధిక, కన్వీనర్ వెంకట్రావు, రాజపురం ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు తులసీబాయ్ పాల్గొన్నారు.

చదువులో ప్రగతి సాధించాలి

పోలాకి: కెజిబివిలో చదువుతున్న విద్యార్థులు చదువులో ప్రగతి సాధించినట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని కెజిబివి మోనటిరింగ్ అధికారులు ఆర్.జయప్రకాష్, జి.లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని గంగివలస కెజిబివి పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల చదువు సామర్థ్యాలు, భోజన సౌకర్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మరమ్మతులకు చేపట్టిన పనులను పరిశీలించారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న జయప్రకాష్

గణితంపై క్విజ్ పోటీలు

కవిటి: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట, కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో గణిత ముగ్గుల పోటీలు, గణిత శాస్త్రవేత్తల జీవిత చరిత్రలపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలు, గణితంపై క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో విద్యార్థులు కూర్చొని రామానుజన్ సంఖ్యను స్మరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, బిందుమాధవి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కృష్ణ, గోపి, రామకృష్ణ, అప్పలరాజు, శ్రావణి, నాగమణి, జ్యోతి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో జాప్యం సరికాదు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించుకొనేందు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశించినా తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ పట్టించుకోకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పిటిసి దుబ్బ వెంకటరావులు విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వాలంటీర్ల ద్వారా సచివాలయాల్లో నమోదు చేసుకున్నా ఇంటి స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వంపై చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఓ సమావేశంలో పెద్ద బమ్మిడి పంచాయతీకి చెందిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తహశీల్దార్కు ఆదేశించారని గుర్తు చేశారు. కానీ, ఇప్పటి వరకు వాటిని మంజూరు చేయలేదని పేర్కొన్నారు. సమావేశంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, నాయకులు పేడాడ వెంకటరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి, జెడ్పిటిసి

గురుకుల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో పెద్దపాడు గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనపరిచారు. గురువారం జిల్లాస్థాయిలో జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ విభాగం, వక్తృత్వ పోటీల్లో తొమ్మిది, ఎనిమిదో తరగతి విద్యార్థినులు కావ్య, రాణి మొదటి రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినులు వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కలిగిఉండాలని, హక్కులపై గ్రామాల్లో తెలియ చేయాలన్నారు. ప్రపంచంలో సామాన్యుడు మొదలుకొని అందరూ వినియోగదారులేనని మీరందరూ తాము కొనుగోలు చేసిన వస్తుసేవల బిల్లులను పొంది వాటి వారంటీకి అనుగుణంగా తగిన హక్కులను పొందవచ్చన్నారు. వినియోగదారుల హక్కులు, ఆ హక్కులకు భంగం కలిగితే ఎవరికి ఫిర్యాదు చేయాలి, నష్టపోతే పరిహారం ఎలా పొందాలి వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజూష, హైమ, విజయశ్రీ, సరిత, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

విద్యార్థినికి పరామర్శ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అపెండిసైటిస్ శస్త్రచికిత్సకు రిమ్స్లో చేరిన ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటి పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జాస్మిన్కు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని రిమ్స్ సూపరింటెండెంట్ స్వామినాయుడును గురువారం డైరెక్టర్ ఆచార్య కొక్కిరాల వెంకట గోపాల ధనబాలాజీ కలిసి కోరారు. కడుపునొప్పితో బాధపడుతున్న జాస్మిన్ అత్యవసర శస్త్రచికిత్స కోసం రిమ్స్ చేర్చడంతో విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడి ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఈయన వెంట ఒఎస్డి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, చీఫ్వార్డెన్ నర్సింహప్పుడు, డీన్ వెల్ఫేర్ రవి ఉన్నారు.


విద్యార్థిని పరామర్శిస్తున్న ట్రిపుల్ ఐటి డైరెక్టర్

గ్రామాల అభివృద్ధికి కృషి

పలాస : గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి ఉంగ ప్రవీణ, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి అన్నారు. మండలంలోని కిష్టుపురంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.3.70 లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశాన వాటిక నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ లఖినాన మహాలక్ష్మి, ఎంపిటిసి గొండు మోహనరావు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు కొర్ల సంతోష్కుమార్, మండల సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవికుమార్, ఉప సర్పంచ్ బూరెల శ్రీనివాసరావు, మహేష్, ఉమాశంకర్, అప్పలస్వామి, డీలర్ పార్వతి పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న నాయకులు

వైసిపి నేతల్లో ఓటమి భయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

యువగళం పాదయాత్ర ముగింపు నూతన నవశకం నాంధి కానుందని, సభకు తరలివచ్చిన ప్రజలను చూసి వైసిపి నేతల్లో ఓటమి భయం ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి వ్యాఖ్యానించారు. గురువారం అరసవల్లిలోని ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఒకే వేదిక పైనుంచి చంద్రబాబు, పవన్కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణలు ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు భావోద్వేగానికి గురయ్యారన్నారు. టిడిపి - జనసేన పొత్తు చారిత్రాత్మకమని, ప్రస్తుత తరుణంలో ఆంధ్రప్రదేశ్ను రక్షించేందుకు ఈ కలయిక దోహదపడుతుందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రజల ఆకాంక్షలకు అనువుగా యువత భవిష్యత్కు భరోసా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ సభకు వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతున్న లక్ష్మీదేవి

నవోదయకు విద్యార్థి ఎంపిక

రణస్థలం: జవహర్ నవోదయ విద్యాలయ పరీక్షలు 2023-24 సంవత్సరానికిగాను రెండవ విడత ఫలితాల్లో స్థానిక ఐరిస్ స్కూల్ విద్యార్థి ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న పతివాడ జ్వలిత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎ.త్రినాధరావు విద్యార్థి జ్వలిత్కు, విద్యార్థి తల్లితండ్రులకు, ఐరిస్ స్కూల్ ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. పరీక్షలకు స్కూల్ వద్ద ప్రతి ఏడాది నవోదయ పరీక్షలకు ఉచితంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ స్వాతి పద్మజ, డైరెక్టర్ కె.హరికృష్ణ తెలిపారు.


జ్వలిత్కు అభినందనలు తెలియజేస్తున్న ఎంఇఒ,ఉపాధ్యాయులు